మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
బుధవారం, సెప్టెంబర్ 6 2023 పేజీలు



### నగరాన్ని స్వచ్ఛత దిశగా నడిపించేందుకు

# అత్యుత్తమ పారిశుద్ధ్య విదానాలు అమలు

**-మేయర్ గుండు సుధారాణి**
**ఇంగ్లాండ్ డిప్యూటీ**
**-కాన్సులేట్ నగర పర్యటన**
**-కుడా కార్యాలయంలో కలిసిన మేయర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ తో సమావేశం**



**వరంగల్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** చారిత్రక ఓరుగల్లు నగరాన్ని స్వచ్ఛత దిశగా నడిపించేందుకు అత్యుత్తమ పారిశుద్ధ్య విదానాలు అమలు చేస్తున్నట్లుగా గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఒక రోజు పర్యటన నిమిత్తం మంగళవారం నగరానికి వచ్చిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ ను కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, వైస్ చైర్మన్/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా కలిసి పూల మొక్కలను అందజేసి ఆహ్వానించారు. అనంతరం హనుమకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో విదేశాల ప్రతినిధులతో మేయర్, కుడా చైర్మన్, కమిషనర్, బల్దియా, కుడా అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూఎంసీ, కుడా ఆధ్వర్యంలో వరంగల్ మహా నగరంలో పట్టణ ప్రగతి, సాధారణ నిధులు, సీఎం ఆసురన్స్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, స్మార్ట్ సిటీ తదితర పథకాల క్రింద అమలవుతున్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల విధానాలను వేర్వేరు దృశ్యరూప ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా పేరొందిన వరంగల్ మూడుసార్లు ఓడీఎఫ్ డబుల్ ప్లస్, స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకులు, యునెస్కో గ్లోబల్ లర్నింగ్ సిటీస్ అవార్డ్, ఫాస్ట్ మూవింగ్ సిటీస్ అవార్డులు, సాధించినట్లు తెలిపారు. మహా నగరంలో అమలు చేస్తున్న అధునాతన శానిటేషన్ పద్ధతుల గురించి వివరిస్తూ, ఇక్కడ భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ లేదని, పూర్తిగా ఆన్-సైట్ పారిశుద్ధ్యంపై ఆధారపడుతున్నట్లు ఆమె తెలిపారు. గ్రేటర్ వరంగల్ లో సుమారు 12 లక్షల జనాభా ఉందని వరంగల్ హనుమకొండ జిల్లాలలోని 66 వార్డుల నుండి ప్రతిరోజు 404 టన్నుల చెత్త సేకరణ, బయో మైనింగ్ నిర్వహణ, గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా 1107 కమ్యూనిటీ, ప్రజా మరుగుదొడ్లు మొబైల్ షీ టాయిలెట్స్ నిర్వహణ, ఎస్టిపి, ఎఫ్ఎస్టిపి ల -మిగతా 2లో

### వరంగల్ విద్యాశాఖ ఆధ్వర్యంలో

# గురుపూజోత్సవం

**-పాల్గొన్న మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్యే నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య**





**వరంగల్, సెప్టెంబర్ 5, మనం బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ-వరంగల్ వారి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం హంటర్ రోడ్, ఉర్సుగుట్ట సమీమపంలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ లో కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలను బలోపేతం చేయడం జరుగిందని కరోనా వల్ల కొంత ఇబ్బంది జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో 9 వేల కోట్లతో పాఠశాలల ను అభివృద్ధి చేస్తున్నామన్నారు విద్యార్థులను ఉత్తమ ప్రతిభ కనబరిచే విదంగా వారిని విద్యాధికులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులుగా మీ చేతిలో ఉంది. తెలంగాణ సర్కారు విద్య పట్ల ఒక విజన్ తో పని చేస్తున్నదని పని చేసే ప్రభుత్వానికి ఉపాధ్యాయులు సహకరించాలని మంత్రి కోరారు. **ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ** తెలంగాణ వచ్చిన తరువాత విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి గురుకుల, ప్రభుత్వ,ఉర్దూ పాఠశాలలను గొప్పగా మార్చడం -మిగతా 2లో

# విపక్షాలను నమ్మితే అధోగతే

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్, సెప్టెంబర్ 5, మనం ప్రతినిధి :** అన్ని వర్గాలు, మతాల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. మంగళవారం గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 398 మంది రైతులకు గాను 45 లక్షల 48 వేల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలు, మతాల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్తు సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని శాశ్వతంగా బయటపడేసేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలను రచించి సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రాష్ట్రం ఏర్పడిన ఆరునెలల వ్యవధి లోనే గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్తును సరఫరా చేసి తెలంగాణ చరిత్ర సృష్టించింది. -మిగతా 2లో

### మహిళలు అందజేసే ఫిర్యాదులపై

# తక్షణమే స్పందించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్**





**వరంగల్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** మహిళలు చేసే ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసు అధికారులకు సూచించారు. వరంగల్ కమిషనరేటకు చెందిన పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కేయూసిలోని సెనేట్ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 9 వ తేదీన నిర్వహించబోవు లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం-మిగతా 7లో

### నగరాన్ని స్వచ్ఛత దిశగా నడిపించేందుకు

# అత్యుత్తమ పారిశుద్ధ్య విదానాలు అమలు







**మొదటి పేజీ తరువాయి.....** నిర్వహణ ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి వివరించారు. కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల గురించి  చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ వివరించారు. శానిటేషన్, బయోమైనింగ్, వాహనాలకు జీపీఎస్, ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు విధానాల్ని, పారిశుద్ధ్య కార్మికులకు తీసుకొంటున్న ఆరోగ్య చర్యలు, టీఎస్ బిపాస్ ద్వారా సులువుగా ఆన్లైన్ ద్వారా 21 రోజుల్లో గృహ నిర్మాణ మంజూరు గురించి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా వివరించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ గ్యారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయని అధికారులను ప్రశంసించారు. భవిష్యత్తులో తమ దేశం సహాయ సహకారాలు అందించుటకు కృషి చేస్తామన్నారు. వారి సందేహాలను కమీషనర్, మేయర్ ఈ సందర్భంగా నివృత్తి చేశారు.అనంతరం మేయర్, కుడా ఛైర్మెన్, వైస్ చైర్మన్ లు సంయుక్తంగా డిప్యూటీ కాన్సులేట్ జనరల్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాన్సులేట్ అధికారి నళిని రఘురామన్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, సిఎంహెచ్ఓ డా రాజేష్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి బల్దియా ఈఈ సంజయ్ కుమార్, కుడా ఈఈ భీమ్ రావు, ఆస్కి ప్రతినిధి డా రాజ్ మోహన్ తోపాటు అస్కి సిబ్బంది అవినాష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన వాక్యాన్నందించిన దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ





**సలాల్హ్ ఒమన్ రివైవల్ మీటింగ్ లో పాల్గొన్న డాక్టర్ జాన్ వెస్లీ**

శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : బెతెల్ చర్చ్ సలాల్హ్ ఒమన్ లో జరిగిన మీటింగ్ లో దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ, బ్లెస్సీ వెస్లీ అద్భుతమైన వాక్యాన్నందించారు. ఈ మీటింగ్ లో వేలాది మంది ప్రజలు పాల్గొని డాక్టర్ జాన్ వెస్లీ, బ్లెస్సీ వెస్లీ ఆశిస్సులు అందుకున్నారు.

# విపక్షాలను నమ్మితే అధోగతే

**మొదటి పేజీ తరువాయి.....** కొద్దికాలంలోనే వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్తును ఇచ్చి రికార్డు నెలకొల్పింది. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కరెంటు కోతలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. తీవ్రమైన విద్యుత్తు లోటుతో ఆ రాష్ట్రాలన్నీ తల్లడిల్లుతున్నా యన్నారు.తెలంగాణ రైతులను కేంద్ర ప్రభుత్వం దొంగదెబ్బ తీసింది. అడ్డమైన కొర్రీలతో అన్నదాతను మోసం చేస్తున్నది. ఒకవైపు రైతుబంధులో అర్హుల సంఖ్యను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అక్కున చేర్చుకొంటుంటే, మోదీ సర్కారు మాత్రం పీఎం కిసాన్‌లో ఉన్న రైతులను తొలగిస్తూ వారి పొట్ట కొడుతున్నదన్నారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలదే భవిష్యత్ అని, రైతుకు గిట్టుబాటు ధర లభించేందుకు ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, ఉచిత కరంటు, సాగునీళ్లు అందించి వంద శాతం పంటల కొనుగోళ్లు చేసి రైతుకు అండగా నిలుస్తున్నదని స్పష్టం చేశారు. దేశ చరిత్రలో రెండు సార్లు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. సాంప్రదాయ వ్యవసాయం, సాంప్రదాయ పంటల నుంచి రైతులను బయటకు తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంటల మార్పిడి వైపు నడిపిస్తున్నదని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం మూలంగా ఆయిల్ పామ్ సాగులో దేశంలో తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది. మరో ఏడాదిలో ప్రథమస్థానంలో నిలవనున్నది. ప్రభుత్వ చర్యల మూలంగా తెలంగాణ రైతు ఇప్పుడిప్పుడే  నిలదొక్కుకుంటున్నాడు. భవిష్యత్‌లో తెలంగాణ రైతు దేశానికే ఆదర్శంగా నిలవబోతున్నాడని తెలిపారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలు దేశం దృష్టిని ఆకర్షిస్తున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, రైతులు, గ్రామస్థులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం







**మొదటి పేజీ తరవాయి...** జరిగింది. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో విద్యా రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడం జరుగింది నేడు మనం నెలకోల్పిన గురుకుల పాఠశాలలలో మంచి ర్యాంకులు వస్తున్నాయి. భారతదేశ భవిష్యత్తు విద్య వైద్యంపై ఆధారపడి ఉన్నది. గురువులు గొప్పగా విద్యను బోదిస్తేనే గొప్పగా ఎదగగలం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న  ఉపాధ్యాయులందరికీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ తోపాటు డిఈఓ వాసంతి, కార్పొరేటర్ పల్లం పద్మ రవి, విద్య అధికారులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వ్యాధిబాదితులకు భరోసా సిఎం సహాయనిధి -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**ఆత్మకూర్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిబాదితులకు బరోసాగా సిఎం సహాయనిధి నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామానికి చెందిన జె జనీత్ కి రూ 4 లక్షల ఎల్ఓసి లెటర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్కతాల్ల రవీందర్, వేముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే నిత్య మార్గదర్శకులు : సర్పంచ్ తప్పేట రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గురువును మించిన దైవం లేదని విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. లింగాపురం గ్రామంలోనీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతినీ పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, రమణయ్య, సురేష్, ఇంద్రకరుణాకర్ రెడ్డి, పరమేశ్వర్, కుమారస్వామి, రాజబోయిన కుమార్, గొట్టె ఐలయ్య, పల్లాటి రమేష్, తప్పేట అఖిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ లేని ఆహారం వినియోగదారులకు అందుబాటులో ఉండాలి

### డాక్టర్ పల్లెపాడు దామోదర్



**వరంగల్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** కల్తీ లేని ఆహారం వినియోగదారులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ పౌరసరఫరాల కమీషనర్ అనిల్ కుమార్ ను మంగళ వారం హైదరాబాద్ సోమాజిగూడ లోని పౌరసరఫరాల భవన్ లో కలిసి కోరారు. అలాగే నారాయణ గూడా లోని ఆహార కల్తీ నిరోధక శాఖ తెలంగాణా కార్యాలయంలో డైరెక్టర్ ఎన్ శివలీల, డిప్యూటీ కంట్రోలర్ ఎ విజయ కుమార్ లను సిసిఐ జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీనియర్ సంయుక్త కార్యదర్శి అన్నాప్రగడ శివ పార్వతి తెలంగాణా రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సమస్యలను కమీషనర్, డైరెక్టర్ ల దృష్టికి తెచ్చారు. జాతీయ పోషకాహార మాసం ( సెప్టెంబర్ ) సందర్భంగా వినియోగదారుల జాతీయ కమిటీ తెలంగాణ రాష్ట్రం లో చైతన్య కార్యక్రమాలతో పాటు ఆహార కల్తీ ని అరికట్టి, సంపూర్ణ పోషకాహారం అందించాలని వినియోగదారుల ప్రతినిధులు విన్నవించారు. ఫోర్టిఫైడ్ రైస్ ఆవశ్యకత ను వినియోగదారులకు వివరించడంతో పాటు రైస్ మిల్లర్లు ఫోర్టిఫైడ్ రైస్ తయారీ, పాకింగ్ పై తప్పనిసరి గా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని విన్నవించారు. పౌరసరఫరాల శాఖ, ఆహార కల్తీ నిరోధక శాఖ లు సంయుక్తంగా నాణ్యమైన ఆహారాన్ని ఫోర్టిఫైడ్ రైస్ ద్వారా వినియోగదారులకు అందించడం వల్ల జాతీయ పోషకాహార మాసం ఉద్దేశ్యం నెరవేరుతుందని ఉన్నతాధికారులకు వివరించడం జరిగింది. వివిధ వినియోగదారుల సమస్యలను శ్రద్ధగా విన్న అధికారులు వినియోగదారుల చైతన్యానికి కృషి వినియోగదారుల సంఘాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఫోర్టిఫైడ్ రైస్ ను తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో ఆహార పదార్థాలు వాడకం లో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం "ఆహార కల్తీ నివారణ - వినియోగదారుల చైతన్యం" పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఇంకా నేటి కార్యక్రమం లో వినియోగదారుల వ్యవహారాల డిప్యూటీ కమిషనర్ సి.పద్మ, అసిస్టెంట్ కమిషనర్ షేక్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

# ఘనంగా స్పందన మానసిక మనోవికాస కేంద్రంలో గురుపూజోత్సవ వేడుకలు

### హాజరైన డాక్టర్ అనతా రెడ్డి



**బాలసముద్రం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** జాతీయ వినియోగదారుల తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హనుమకొండ లోని సృందన మానసిక మనోవికాస కేంద్రంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోస్వవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా డాక్టర్ అనితా రెడ్డి, ఆత్మీయ అతిధిగా ఫాదర్ జొరుమ్ విచ్చేసారు, జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉపాధ్యాయులకు గురువులకు అభివందనాలు, హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిసి శాలువా, బహుమతులతో ఘనంగా సన్మానించారు, పిమ్మట పిల్లలలు పాటలు పాడి డాన్స్ లు చేసి అలరించారు, ఈ సందర్భంగా అనితా రెడ్డి మాట్లాడుతూ గురువుకు ఉండే స్థానం మరెవరికి ఉండదని అది అందరి కంటే ప్రత్యేక స్థానం అని అన్నారు, సాధారణ పిల్లలను తీర్చిదిద్దే టీచర్స్ కి మానసిక దివ్యాంగుల పిల్లలను తీర్చిదిద్దే టీచర్స్ కి ఎంతో తేడా ఉంటుందని వీరు ఎంతో ప్రేమ, ఓర్పు తో సహనంతో పిల్లలకు ప్రతీది నేర్పించాల్సి ఉంటుందని అలాంటి టీచర్స్ ని సన్మానించడం అంటే మన సంస్కారానికి నిదర్శనం అని అన్నారు, డాక్టర్, లాయర్, ముఖ్య మంత్రి, ప్రదాన మంత్రి ఇలా ఎవరు ఏ స్థాయిలో ఉన్న ఒకప్పుడు ఓ గురువుకు శిష్యులేనని అన్నారు, గురువులు చెప్పిన మంచిని గ్రహించి ఆచరించిన వారి జీవితాలు ఎప్పుడ్షు ఉన్నతమైనవి గానే ఉంటాయి అని అనితా రెడ్డి అన్నారు. ఫాదర్ జొరూమ్ మాట్లాడుత్షు ఎంతో సహనంతో ఈ పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పు తున్న టీచర్స్ కి ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఉంటాయని, తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు, డాక్టర్ అనితా రెడ్డి, ఫాధర్ జరుమ్, రాజేందర్ రెడ్డి, సుచరిత, వసుధ, హరిత, పిల్లలు పాల్గొన్నారు. పిమ్మట పిల్లలకు మిఠాయిలును అందించారు.

# చదువుతో పాటు విలువలు నేర్పించాలి

**-విద్యాబుద్ధులు నేర్పించిన గురువు కి పాదాభివందనం**

**-వివిధ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవకార్యక్రమాలు**

**-మేదాస్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు**




**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** ఒక విద్యార్థికి భావి పౌరులుగా, విద్యావంతులుగా తీర్చిదిద్ది ఒక సమాజాన్ని తయారు చేసి, ఒక దేశాన్ని, ప్రపంచాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఘనమైనదని సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని విద్యాబుద్ధులు నేర్పించిన గురువు లకుశాలువతో సన్మానించి, పూల మొక్క అందజేసి వారికి గురుపూజ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సెయింట్ థామస్, లయోలా, సెయింట్ మేరీ, విద్యా జ్యోతి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఓయాసిస్, వివేకానంద, అక్షర లతోపాటు తాటికొండ ఇప్పగూడెం శివునిపెల్లి, తానేదార్‌పల్లి, పాముసూర్, చాగల్లు, కొత్తపెల్లి, నెమలిగొండ ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ దేవుడు, గురువు పకపక్కన ఉంటే నేను మొదటగా గురువుకే నమస్కరిస్తా దేవుడు అనేది భగవంతుడు అని, మొదట తనకు చెప్పింది తన గురువు అని అన్నారు. సమాజంలో గురువుకు ఉన్నత స్థానం అంత గొప్పది అని విద్యార్థి యొక్క జీవితాన్ని మార్చేది ఉపాధ్యాయుడే అని విద్యార్థి చేసే ప్రతి ప్రయత్నానికి గురువుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఆచార్యదేవోభవ అని గురువుని దేవుడి కంటే సమానంగా కొలిచి, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. సమాజానికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు మరువలేనివి అని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం చిన్నప్పుడు వారు దుర్భర జీవితాలు అనుభవించారని వారు నిరంతరం కృషి పట్టుదలతో మహోన్నతులుగా ఎదిగారని గుర్తు చేశారు. మాతృదేవోభవ - పితృదేవోభవ - ఆచార్యదేవోభవ అన్నారు ఆనాటి పెద్దలు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే అని చెప్పవచ్చు. ఉపాధ్యాయుల దగ్గర నుండి నేర్చుకున్న నడవడిక, క్రమశిక్షణ, పట్టుదల మాత్రమే ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల చేతిలో ఉందని విద్యార్థులకు భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని, విద్యార్థుల్లో జ్ఞానజ్యోతులను వెలిగించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని, విద్యార్థి లోకం అంతా భావి భారత కాంతి దీపాలుగా మారెందుకు ఉపాధ్యాయులు అందరూ పాటుపడాలని కోరారు. విద్యార్థుల మనసును విశ్లేషించడంలో ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉండి అందుకోసం విద్యార్థులతో చనువుగా, స్నేహంతో మెలుగుతారు. నాకు విద్యాబుద్ధులు, నడవడిక, క్రమశిక్షణ, విలువలు, పట్టుదల నేర్పించిన ఉపాధ్యాయుడు కి సన్మానించి పాదాభివందనం చేయడం నాకు గర్వంగా ఉందని పలువురు విద్యార్థులు అన్నారు

## సింగపురం ఇందిర కు మద్దతు ఇచ్చి ఆశీర్వదించిన మందకృష్ణ మాదిగ



**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** హైదరాబాద్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆఫీస్ కి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేసి తమ మద్దతును ఇచ్చి ఆశీర్వదించారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన నార్కోటిక్ అధికారులు



**వరంగల్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా నెలకొల్పబడిన తెలంగాణ స్టేట్ నార్కోటిక్ యాంటీ బ్యూరో పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మార్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. సిపి ని కలిసిన వారిలో ఏసిపి సైదులు, ఇన్స్పెక్టర్లు రాజేష్ నాయక్, సురేష్ వున్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల విక్రయాల నియంత్రణకై ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ యాంటి బ్యూరో పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు కు అధికారులు అదేశాలు జారీ చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**శాయంపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** విద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 13 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా ప్రతినిధి మెతుకు తిరుపతి రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన శిఖరాలకు అధిరోహించే విధంగా ఉపాధ్యాయుడు విద్యార్థులను తయారు చేస్తాడని, అలాంటి ఉపాధ్యాయులను గురువు పూజోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపధ్యాయులను సన్మనిచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రమాదేవి, ఎంపిడిఓ కృష్ణమూర్తి, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ట్స్ కాలేజీలో గురుపూజోత్సవం



**సుబేదారి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురుపూజోత్సవం సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల తెలుగు విభాగాధిపతులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ కర్రే సదాశివలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆగపాడు రాజు, గిరి ప్రసాద్, సుజాత, శంకర్, యాకమ్మ, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా గురుపుజోత్సవ వేడుకలు

**-మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం**

**-అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 1980 మంది ఉపాధ్యాయులకు సత్కారం**

**-గురుపుజోత్సవం సందర్బంగా ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే అరూరి**



**వరంగల్, సెప్టెంబర్ 5, మనం ప్రతినిధి :** తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్నిస్తారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ 55 వ డివిజన్ భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని గురువులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలని సూచించారు. చదువు చెప్పేవారు మాత్రమే గురువులు కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతిఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతస్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ జీ డిగ్రీ, పీజీ కళాశాలలో టీచర్స్ డే



**నక్కలగుట్ట, సెప్టెంబరు 5, మనం న్యూస్ :** ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తని,అందుకే ఆ వృత్తి అంటే నాకు ఎంతో గౌరవమని మాస్టర్ జి కళాశాల చైర్మన్ సంగం రెడ్డి సుందర్రాజు యాదవ్ అన్నారు.హంటర్ రోడ్ లోని మాస్టర్ జి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీపక్ అనే విద్యార్థి 450 పేపర్లపై చేతితో వేసిన సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని గీసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠాలతో పాటు జీవిత పాఠాలను నేర్పే సద్గురువులందరికీ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ అచ్యుత్ రాజ్, ప్రిన్సిపల్ ప్రోలరాం, అధ్యాపకులు సూర్య, అనురాధ, శ్రీకాంత్, సాహితీ, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 1 వ డివిజన్ పరిధిలోని పలివేల్పుల గ్రామ వరద బాధితులకు బాలవికాస, ఆమెజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి, డివిజన్ అద్యక్షులు నరెడ్ల శ్రీధర్, మార్కెట్ డైరక్టర్ గనిపాక విజయ్, జక్కుల వెంకటేశ్వర్లు, గణిపాక కల్పన, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాటశాలలో

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కాజీపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** కాజీపేట సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందరు కృష్ణుడు, గోపికల వేషధారణతో హాజరైనారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులలో మన సంస్కృతి సాంప్రదాయాల మీద అవగాహన పెంపొందించటానికి అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు గోపిక, కృష్ణుడిని ఊయలలో ఊరేగిస్తూ ఉయ్యాల పాటలు ఆలపించారు. కృష్ణుడి పాటలకు నృత్యాలు చేసి ఉట్టి కొట్టే ఆటను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేలు, పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్జలున్నీసా, సతీష్, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, రాకేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 9న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## న్యాయవాది డి రవీంద్ర శర్మ

**జనగామ, సెప్టెంబర్ 5, మనం ప్రతినిధి :** ఈనెల 9 న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ జనగాం కోర్ట్ 5/ 9 /2023 న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో మంగళవారం జనగాం జిల్లా న్యాయవాదులతో సీనియర్ సివిల్ కోర్టులో 9 వ తేదీన జరగబోయే జాతియా లోఖ్ అధాలత్ కి సంబంధించి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ మాట్లాడుతూ న్యాయవాదులకు తమ దగ్గర ఉన్న పెండింగులో రాజీ పడడానికి అవకాశం




ఉన్న కేసులను ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరిష్కరించు కొవాలని, ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ కోర్ట్ లందు పెండింగ్ లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక లోక్ అదాలత్. ఈ లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందని అన్నారు. లోక్ అదాలత్ లో కేసు పరిష్కరించుకుంటే ఇరు వర్గాలు గెలిచినట్టే. ఈ లోక్ అదాలత్ ల ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి విక్రమ్, జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి నర్మద జనగాం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూరెళ్ల శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్

**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబరు 5, మనం న్యూస్ :** ఘన్పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 9 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలపై గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ గద్దెనెక్కిన దగ్గర నుండి నిత్యవసర ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందని అన్నారు పాలనను పక్కనపెట్టి కులం పేరుతో మతం పేరుతో మనుషులను విడదీస్తుందని అన్నారు ఉప్పు పప్పు వంటనూనె గ్యాస్ పెట్రోల్ ధరలను నియంత్రించడంలో



కేంద్ర ప్రభుత్వం గోరంగా విఫలమైందని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన మోడీ ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు తన 9 సంవత్సరాల పాలనలో సామాన్యుడికి ఏ ఒక్క పథకం కూడా అందలేదని ఎద్దేవ చేశారు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా ప్రైవేట్ పరం చేసిండని అన్నారు ఇప్పటికైనా ధరలు నియంత్రించకపోతే రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు రాష్ట్రంలో కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాల అమలులో విఫలమయ్యారని అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిలో నాకమన్నట్టుగా పాలన సాగిస్తున్నాడని అన్నారు దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానన్న హామీ మరిచి దళిత బంధు పేరుతో కొద్దిమంది తన పార్టీ వాళ్లకే ఇచ్చి దళితులను మోసం చేశాడని బీసీ మైనారిటీ బందు అని గ్రామానికి ఒకరిద్దరికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానన్న కేసీఆర్ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలైన పరిస్థితి లేదని అన్నారు సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే వారికి గృహలక్ష్మి పథకం ఇస్తానని అసెంబ్లీలో మాట్లాడిన కేసీఆర్ ఇప్పటివరకు ఆ పథకం అమలైన దాఖలాలు లేవని అన్నారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను మరచి వారిని పట్టించుకునే పరిస్థితి లేదని యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పటికీ ఆ ఊసే లేదని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సాధించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు దైద రాములమ్మ మంద మహేందర్ శాఖ కార్యదర్శులు పిట్టల నాగేష్ పోలాస్ కిష్టయ్య పొగాకు యాదగిరి రామగోని సతీష్ సట్ల రాజు రైతు సంఘం జిఎంపిఎస్ మండలల కార్యదర్శులు లింగనబోయిన కుమార్ మ్యాదరబోయిన కరుణాకర్ డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి నీరటి సంపత్ సీనియర్ నాయకులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టీచర్స్ డే వేడుకలలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు



**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ ఇన్స్టిట్యూట్ లో జరిగిన టీచర్స్ డే సెలెబ్రేషన్స్ కు డిఆర్‌డిఓ ఆఫిసర్ ఏ శ్రీనివాస్ కుమార్, ఏ శ్రీనివాస్ (ఏఎంఒ), ఫాదర్ జెరోమ్, బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ఫౌండర్ డాక్టర్ చరంజిత్ రెడ్డి, బన్ను జనరల్ సెక్రటరీ ఈవి శ్రీనివాస రావు, బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి కిరణ్ కుమారి పాల్గొన్నారు. అతిధులు మాట్లాడుతూ ఇటువంటి పిల్లలకు సేవలను అందిస్తున్న ఉపాధ్యాయలు అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసినారు. పిల్లలందరిని ఉద్దేశించి మానవసేవయే మాధవ సేవ అని చెప్పారు. ఇటువంటి పిల్లలతో గడపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయలు అందరిని సన్మానించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...



**నర్మెట్ట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మోడల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రిన్సిపాల్ శరత్ కుమార్ మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణదేశానికి ప్రథమ పౌరుడి స్థాయికి ఎదగడమే కాకుండా భారతరత్నగా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సదానందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రాజయ్య పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

## టిఎంహెచ్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్య

**ధర్మసాగర్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** తెలంగాణ తొలిఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పై అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్యఅన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో కొట్టే పద్మయ్య మాట్లాడుతూ,హనుమకొండ జిల్లా నయీమ్ నగర్ లో మాదిగ చమార్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 4న జరిగిన మాదిగ మేధావుల సదస్సు కార్యక్రమానికి అన్ని పార్టీల మాదిగ మేధావులను ఆహ్వానించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరు కావడం జరిగిందన్నారు. కొంతమంది వ్యక్తులు కుట్రపూరితంగా సోషల్ మీడియాలో పార్టీ మారినట్లు అసత్య



ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి కుట్రపూరిత చర్యలను టిఎంహెచ్ డి సంఘం పూర్తిగా ఖండిస్తున్నామని ,ఇలాంటి ప్రచారాలు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య తెలంగాణ కోసం తన ఎమ్మెల్యే పదవిని లెక్కచేయకుండా రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని ముందు వరసలో తీసుకపోయిన నాయకుడని ఆయన అన్నారు .అలాంటి వ్యక్తిపై అసత్య ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. సోషల్ మీడియాలో నిజాన్ని నిర్భయంగా చూపించాలి తప్ప, అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. ఇలాంటి తప్పుడు వార్తలుసోషల్ మీడియా కే ప్రమాదం అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో మాదిగలు 12 శాతం ఉన్నారని ఎస్సీ నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల్లో మాదిగ జనాభా కలిగిన ఎస్సీలకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకొనే ఏ నిర్ణయానికి అయినా కట్టుబడి ఉండే వ్యక్తి రాజయ్య ఒక్కడే అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం ప్రణయ భాస్కర్, ఎమ్మెల్యే రాజయ్య స్పష్టంగా మీడియా సమక్షంలో మాట్లాడిన సందర్భాన్ని ఈ సందర్భంగా పద్మయ్య గుర్తు చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యమంత్రి కేసీఆర్ వెంబడే ఉంటారని అన్నారు. ఎమ్మెల్యే రాజయ్యకు బహుజన, మాదిగ మేధావులు , ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు.

# కడియం శ్రీహరిని కలిసిన వేణుగోపాల స్వామి గుడి పరిరక్షణ కమిటీ



స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు కడియం శ్రీహరిని కలిసిన ఇప్పగూడెం మధనాపురి వేణుగోపాలస్వామి గుడి పరిరక్షణ కమిటీ సభ్యులు హనుమకొండ లోని ఆయన నివాసములు కలిసిన అనంతరం ఇప్పగూడెం గ్రామానికి చెందిన పల్లె రవి, ఇతర సభ్యులు మాట్లాడుతూ మీ లాంటి వారిపరిరక్షణలో గుడి అభివృద్ధి జరగాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఇప్పగూడెం పల్లెటూరు కావున ఇప్పటికి దాతలు చిన్న చిన్న మరమ్మత్తులు పూజారి గృహ నిర్మాణము జరిపియున్నారని తెలపగా వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరతగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని పురమాయించార నీ వారు తెలిపారు. ఇట్టి విషయమై ఎలాంటి సహాయమైన చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆలయ కమిటి సభ్యులకు హామీ ఇచ్చారు. అలాగే ఫోర్ ఎల్పి దేవాదుల కెనాల్ గురించి వివరించగా నియోజకవర్గ ప్రజలందరు తన కుటుంబసభ్యులేనని రైతు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారిస్తా నాని అన్నారు. గతంలో కూడా నా దగ్గరికి వచ్చిన రైతులకు గాని ఇతర ఎవరు లైనా పనిచేసి పెట్టానని ఇక ముందు కూడా ప్రజల తోటే ఉంటానని ప్రజల కోసం పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమంద రాజు, ఆకుల నర్సింహారాములు, వట్టె రత్నాకర్ రెడ్డి, ప్రొఫెసర్ గుర్రం దామోదర్, జూలూకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, న్యాయం సంపత్ రెడ్డి, రాపోలు మధుసూదన్ రెడ్డి, కత్తుల గట్టు మల్లయ్య, డ్రైవర్ మల్లయ్య, జక్కుల పరుశరాములు, దాసరి రాజు, సట్ల వెంకటరమణ, మందపురం సతీష్, మందపురం అనిల్ ప్రకాష్ రెడ్డి, కొల్లూరి మహేష్, ఆరూరి జయప్రకాశ్ కడియం శ్రీహరికి బోకేను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఫిక్స్డ్ జీతం నిర్ణయించాలని ఆశా వర్కర్ల ధర్నా



కాజీపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పనిని బట్టి పారితోషకం కాకుండా ఫిక్స్ జీతం 18 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. కడిపికొండ సోమిడి ప్రాథమిక వైద్యశాల ముందు నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధులతకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ఆశా వర్కర్లు తెలంగాణ రాష్ట్రంలో గత 18 సం?రాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్సిరకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లకు అన్యాయానికి గురవుతున్నారు. గతంతో పోలిస్తే ఈ కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగింది. పారితోషికంతో పాటు పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నది. ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో పని చేయాలని ఆశాలకు ప్రభుత్వం చెప్తున్నది. ఇంత పని చేస్తున్న ఆశాలకు పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఒకవైపు పని భారం పెరిగింది. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. ఆశాల పారితోషికాలను రూ.18,000/-లకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు యాకూబీ, శ్రీవాణి, రమ, యశోద, మహేశ్వరి, ఎల్లమ్మ, జయ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన గొడుగు శ్రీనివాస్



చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణితం శాస్త్ర ఉపాధ్యాయుడు గొడుగు శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ హెచ్ ఎం పర్వత రమణారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. గొడుగు శ్రీనివాస్ 1995లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విధులలో చేరారు. 2001 వ సంవత్సరం గణిత శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. గత 28 సంవత్సరాల నుండి అంకితభావంతో, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి నిరంతరము కృషి చేస్తూ విద్యాభివృద్ధికి పాటు పడుతున్నారు. కఠినమైన గణిత అంశాలకు సులభతరమైన కృత్యాలు తయారు చేసి విద్యార్థులకు కృత్యాధార బోధన చేశారు. అనేక మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ రకాల గణిత ఎగ్జిబిషన్ లలో, సైన్స్ ఫేర్ లలో బహుమతులు పొందారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్)వరంగల్ జిల్లా శాఖ చే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో పాటు పలు సంస్థలు గణిత రంగానికి చేసిన సేవలను గుర్తించి అవార్డులు అందించాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పర్వత రమణారావు, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, మమత, రవికుమార్, సుందర్, మాధవి, మురళి, రవీందర్, మోహన్ రావు, కృష్ణ, క్రాఫ్ట్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు, మానవతామూర్తి రామస్వామికి ఘనంగా సన్మానం





కాజీపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : గిరిజన బాలికల పాఠశాల,ఆశ్రమ వసతి గృహంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా రిటైర్ ఆఫీసు సూపరిండెంట్,సామాజిక సేవ కార్యకర్త సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గత నాలుగు సంవత్సరముల నుండి ఆశ్రమ పాఠశాలకు అందించిన సామాజిక సేవలు,హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటడం,పారిశుధ్య పనులు,పేద పిల్లలకు వారు అందించిన చేయూత,అందించిన సేవలకు గాను బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా శాలువాతో రామస్వామిని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రామస్వామి మానవతా విలువలు, చైతన్య స్ఫూర్తి మాకు భావితరాలకు ఆదర్శమని,అభినందనీయమని వారిని కొనియాడారు...

# ఆర్ట్స్ కాలేజీలో గురుపూజోత్సవం



సుబేదారి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురుపూజోత్సవం సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల తెలుగు విభాగాధిపతులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ కర్రె సదాశివలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆగపాడు రాజు, గిరి ప్రసాద్, సుజాత, శంకర్, యాకమ్మ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : 12 వ డివిజన్ కేఎల్ మహేంద్రా నగర్ కు చెందిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు మహ్మద్ ఖాసీం అల్లుడు ఎండి రషీద్ ఇటీవలే మరణించగా మంగళవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసానికి వెళ్లి రషీద్ కి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, కార్యదర్శి కొంకెట్టి వేణు, శివ, జన్ను శారద, ఎండి అగ్బర్, యాకుబ్ పాషా, కొమురయ్య తదితరులు ఉన్నారు

### పంట రుణాలు పొందిన రైతులు వెంటనే

# రెన్యువల్ చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



**జనగామ, సెప్టెంబర్ 5, మనం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ పథకం కింద మాఫీ చేస్తున్నందున రుణాలు పొందిన రైతులు ఇప్పటివరకు రెన్యువల్ చేసుకోని రైతులు వెంటనే రుణాలు తీసుకున్న బ్యాంకుల వద్దకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య కోరారు. పంట రుణాలు తీసుకొని రెన్యువల్ చేసుకున్న రైతులు సంబంధిత బ్యాంక్ లో సంప్రదించి రుణమాఫీ డబ్బులు పొందవచ్చని తెలిపారు. రుణాలు పొంది బ్యాంకులలో ఇప్పటివరకు రెన్యువల్ చేసుకొని వారు ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారిని కలిసి సలహాలను, సూచనలు తీసుకొని రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. సంబంధించి మేనేజర్లను సంప్రదించి వివరాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### మహిళలు అందజేసే ఫిర్యాదులపై

# తక్షణమే స్పందించాలి

**మొదటి పేజీ తరువాయి...** అయ్యేందుకుగాను స్టేషన్ అధికారులు యత్నించాలని, నిరుపేద, మద్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం పడకుండా ట్రాఫిక్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలకు మచ్చ తీసుకవచ్చే విధంగా పోలీసు అధికారులు వ్యవహరించవద్దని, మహిళా పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించడంతో పాటు, శాంతి భద్రతలపై ప్రస్తావిస్తూ పోలీస్ స్టేషన్ ల వారిగా గత మూడు సంవత్సరాల క్రితం ఆస్తి నేరాలకు పాల్పడిన నేరస్తుల ప్రస్తుత స్థితిగతులను విచారించాలని, అలాగే రౌడీ షీటర్ల వ్యవహారశైలిపై కూడా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, పోలీస్ స్టేషన్ వారిగా గుర్తించిన నేరస్తులపై పీడీ యాక్ట్ నమోదుకు తగు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ స్టేషన్ వారిగా నమోదయిన కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల దర్యాప్తు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, రవీందర్, సీతారాం, ట్రైనీ ఐపిఎస్ అంకిత్ తోపాటు ఎసిపి లు, ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

### గురుపుజోత్సవం సందర్బంగా ఎమ్మెల్యే అరూరిని సన్మానించిన ఏజిఎఫ్ విద్యార్థులు



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల విద్యార్థులు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ని సన్మానించి గురుపుజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పంట నష్టపరిహారం సర్వేలో అగ్రికల్చర్ ఏఈఓ స్మిత నిర్లక్ష్యం






**-బారిగా నష్టపోయిన రైతులు**

**-చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులకు విన్నపం**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలంలో అగ్రికల్చర్ ఏఈవో స్మిత నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. అకాల వర్షం తో పంట నష్టపోయిన రైతుల నోట్లో మట్టి కొట్టిందనే చెప్పుకోవాలి. దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వని చందంగా గత వేసవిలో మునుపెన్నడూ లేని విధంగా అతి భారీగా వర్షాలు కురవడంతో మిర్చి, మొక్కజొన్న భారీగా సాగు చేసిన రైతులు వర్షానికి తీవ్రంగా నష్టపోయారు. దీంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతుల పరిస్థితి ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సిఎం కెసిఆర్ నియోజకవర్గ పరిధిలోని దుగ్గొండి మండలంలో రైతులు నష్టపోయిన పంటలను పరిశీలించి మిర్చి, మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ 10 వేల నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపోయిన రైతులను పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని సూచించారు. కాగా చెన్నారావుపేట గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్మిత క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించకుండానే తన ఇష్టం వచ్చినట్లు గా సర్వే చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన శ్రమను అధికారి నిర్లక్ష్యం ఫలితంగా నీరుగారిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మంగళవారం రైతుల నష్టపరిహారం వివరాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రకటన చేయగా అందులో నష్టపోయిన రైతుల చాలా మంది మంది పేర్లు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . గ్రామంలో అందరూ వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులకు సంబంధించిన రైతులకు పరిహారం ఎకరం, రెండెకరాల సాగు చేయగా 20 గుంటలు మాత్రమే సాగు చేసినట్లు తప్పుడు సర్వే చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుకుబడి ఉన్న పెద్ద రైతులకు ఎక్కువ ఎకరాల ల్లో సాగు చేసినట్లు అధికారి తప్పుడు రిపోర్టు ఇచ్చి పెద్ద రైతులకు మేలు చేయడంలో మతలబు ఏమిటోనని పలువురు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ఏఇఓ విధుల పట్ల నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ప్రభుత్వం అందించే నష్టపరిహారం పొందలేక పోయారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా, జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించిన ఏఈఓ పై చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి నీతి నిజాయితీ గురించి మాట్లాడే అర్హత రేవురికి లేదు

**-నర్సంపేటలో మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ఆపి వైద్య విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్న రేవూరి..**

**-తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**-తెలంగాణ ఉద్యమకారులు ఎండి రఫీ, టేకుల స్వామి సాదు నర్సింగరావు**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :** మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మహమ్మద్ రఫీ, టేకుల స్వామి, సాదు నర్సింగరావు లు పాల్గొని మాట్లాడుతూ నిన్న కాక మొన్న రేవూరి ప్రకాష్ రెడ్డి కొంతమంది ఉద్యమకారులను సమీకరించి వారితో చర్చ గోష్టి కార్యక్రమాన్ని పెట్టి ఉద్యమకారుల మధ్య వైరుధ్యాన్ని సృష్టించే ఆలోచన చేస్తున్నాడని దీన్ని తెలంగాణ ఉద్యమకారులుగా మేము పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. నాటి తెలంగాణ మలిదశ ఉద్యమంలో మా ఉద్యమ నాయకుడు ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి లాటిదెబ్బలను సైతం పడి ఎన్నో కేసులపాలై ఉద్యమం చేసే క్రమంలో మీరు టిడిపి పార్టీలో ఉండి తెలంగాణకి సపోర్ట్ చేయాల్సింది పోయి తెలంగాణ రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసి తెలంగాణ వస్తే ఆంధ్ర నాయకుల మోచేతి నీళ్లు తాగడం ఎక్కడ ఆగిపోతాదో అని గ్రహించి ఉద్యమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేశావు నీవా ఉద్యమం గురించి మాట్లాడేది? మీరా ఉద్యమ నాయకుడు గురించి మాట్లాడేది? ఉద్యమ సారధి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా అని మేము ప్రశ్నిస్తున్నాంఅన్నారు ? అలాగే నర్సంపేటకు గౌరవాన్ని తీసుకువచ్చే మెడికల్ కాలేజ్ ని నాణ్యత లేదంటూ కిషన్ రెడ్డి ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేస్తూ వైద్య విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే కుట్రలు పన్నుతున్న నిన్ను నర్సంపేట ప్రజానీకం క్షమించరు. నిన్న మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రి నాణ్యత లేదని నేడు హాస్పటల్ నిర్మాణ నమూనా సరిగ్గా లేదని అనుచిత వాక్యాలు చేస్తున్నావు ఇలాంటి అనుచిత వాక్యాలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలి ఒక కాంట్రాక్టర్ అయినా నీవు నాణ్యత ఉంటేనే బిల్లులు వస్తాయని కనీస విషయాన్ని నువ్వు మర్చిపోయావాఅని ప్రశ్నించారు ? నాడు ఎమ్మెల్యేగా ఉండి వందల కోట్లుదండుకొని సంపాదించిన మీరు మా పెద్ది నిజాయితీ గురించి మాట్లాడడం హాస్యాస్పదంఅన్నారు . నీతి, నిజాయితీ, నిబద్దతకే మారుపేరు నిబద్ధతతో నర్సంపేట అభివృద్దే ప్రత్యేక ఎజెండాగా నర్సంపేట ను సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకు సమానంగా అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చి మీరు ఊహించని, మీ ఊహకందని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకు వస్తున్నారనే ఈర్షతో తనపై ఆరోపణలు చేస్తున్నారని. నర్సంపేట పట్టణానికి మెడికల్ కాలేజ్, ఆర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ ప్రత్యేక జీవో తీసుకువచ్చినప్పుడు ప్రతిపక్షాలుగా మీరు కనీసానికి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు గాని, స్వాగతించడం కానీ చేయలేని మీరు మా నాయకుడి గురించి మాట్లాడే అర్హత కోల్పోయారని. మీకు అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి ఉన్న అభివృద్ధిపై ఏమన్నా సలహాలు సూచనలు ఇవ్వాలి తప్ప ఇలాంటి ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో మేము మీ కార్యక్రమాలను పూర్తిగా అడ్డుకుంటామని తెలంగాణలో ఉద్యమకారుల గురించి మాట్లాడే అర్హతగాని నైతిక హక్కు గాని మీకు లేదు మీరు తెలంగాణ ఉద్యమ ద్రోహి గానే చరిత్రలో మిగిలిపోయారని తెలంగాణ యావత్ ప్రజానీకానికి తెలుసు. ఇక మీదట తెలంగాణ ఉద్యమకారులను ప్రలోబ పెట్టి ఏమన్నా మాట్లాడినట్టయితే మా ఉద్యమ నాయకుని పెద్ది సుదర్శన్ రెడ్డి అనుచరులుగా మిమ్మల్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కడగండ్ల యాకయ్య, కౌడగాని రాజీరు, అందే వెంకట రాములు, మూడు రమేష్, రాజేందర్, గట్ల కృష్ణయ్య, పరకాల కొమురయ్య పంతులు, మంద యాకంబరం, శీలం రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.